# బంద్

ఉదయం ఏడు గంటలవుతున్నప్పటికి గుర్రు పెట్టి నిద్ర పోతున్న చెంగారావును ధబధబా మని బాదింది రంగామణి ఆనందంగా.

ఉలిక్కి పడి కంగారుగా దబీమని క్రింద పడ్డాడు. క్రింద పడిన చెంగారావుని బల వంతాన లేపి మంచం మీద పడుకోబెట్టి "ఆనందమానందమాయెనే, మావారు మంచి వారాయనే" పాట పాడుతూ డాన్స్ వేసింది రంగామణి.

"నీ ఆనందం పాడుకాను. బంగారం లాంటి నిద్ర పాడు చేసింది కాక డాన్స్ కూడానా! క్రింద పోర్షన్ వాళ్ళ నెత్తిన పిడుగులు పడ్డతున్నట్లుంది. డాన్స్ అపి విషయం చెప్పు" బుసబుస పొంగుతూ కొరకొర చూసి విసుక్కుంటూ అన్నాడు చెంగారావు.

"ఈ రోజు బంద్" రాగయుక్తంగా పాడింది రంగామణి.

చెంగారావు కెవ్వున అరచి దుప్పటిని నర్రున మీదకు లాక్కుని ముసుగుతన్నాడు.

రంగామణి రుసరుసలాడుతూ, దుప్పటి లాగి అవతల పడేసింది.

చెంగారావు గారాలు పోతూ గోడవైపు తిరిగి పడుకున్నాడు.

"మన ఒప్పందం ప్రకారం మీరు తొందరగా లేచి మీ పని కానివ్వండి. నాకసలే ఈ రోజు బద్ధకంగా ఉంది. ఆ దేవుడు నా మీద దయ తలచాడీరోజు" చేతులు పైకెత్తి నమస్కారాలు పెట్టుకుంది.

"ఒప్పందం లేదు వంకాయ కూరలేదు. మొన్న చేసిన పనికి ఒళ్ళు నొప్పులు ఇంతవరకు తగ్గలేదు. ఇవాళ నేను మంచం దిగను గాక దిగను. ఈ రోజు హాయిగా నిద్ర పోతానంతే" భార్యను బుజ్జగించాడు చెంగారావు.

"వీల్లేదు. మీరు అంట్లుతోమి, వంట చేసి, బట్టలు వుతికి ఈ రోజు హాయి హాయి" అన్నది రంగామణి సంతోషంగా తలములకలవుతూ.

"నా వల్ల కాదు" తిక్కగా సమాధానం చెప్పాడు చెంగారావ్.

"అదే మీ నిర్ణయమా?" గట్టిగా అడిగింది

"అంతే!" తల బిరుసుగా చెప్పాడు.

అంతే! బక్కెట్ నీళ్ళు మీద గుమ్మరించి చప్పట్లు కొట్టిమహదానంద పడింది రంగామణి.

చెంగారావుకు నిద్ర తేలిపోయి పరపరా పళ్ళు తోమి పెరట్లోనికెళ్ళాడు. అక్కడ వున్న అంట్లు చూసి గబగబా గుండె బాదుకుని, తల పట్టుకుని అంట్ల ముందు దిగాలుగా కూర్చున్నాడు. రంగామణి కాఫీ, కాఫీ అని గోల చేస్తూ పెరట్లోకొచ్చి భర్తను చూసి "మా వారు బంగారు కొండ, ఒప్పందం ప్రకారం నా చిన్న తొండ" పాట పాడుతూ "నాతో కబుర్లు చెబుతారా? బంద్ రోజున నా పనంతా చేస్తానని మాటిస్తారా? ఇది హైదరాబాదని మరిచి పోతే ఎట్లా? త్వరగా తెమలండి" అంటూ బావి చప్టా మీద కూర్చుని

హాస్యం హాస్యం



-మహర్షి

వయ్యారంగా దంత దావనం చేస్తున్నది. చెంగారావ్ కుళ్ళుకుంటూ అంట్లను దభీమని క్రిందకేసి బాదుతూ తోమ్తుతున్నాడు.

"కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్, అంట్లు తోమాలోయ్, కాఫీ పెట్టి నోటికిస్తే ఎంత రుచిగా ఉంటుందోయ్" చక్కగా పాడుతుంది రంగామణి.

"ఈ అంట్లు నాశనం కాను. నిన్న ఊడిలో వాళ్ళందర్నీ పిలిచి, భోజనాలు పెట్టావా?" అక్కసుగా అన్నాడు చెంగారావు.

"అదేం కాదులెండి. మొన్నా మధ్య బంద్ జరిగింది కదా! ఆ రోజు నుండి మళ్ళీ బంద్ వచ్చే వరకు అంట్లు తోమకూడదని నిర్ణయించు కున్నాను. పండిన అంట్లన్నీ అక్కడే పడేసి, బంద్ వచ్చేలా చేయమని రోజూ పూజలు చేస్తున్నాను. మా పూజలు ఈ రోజు ఫలించాయి" చెప్పింది సంతోషంగా.

"నీ పూజలు నువ్వు నాశనం కాను. అయినా బంద్ దేనికట?" దీర్ఘం తీశాడు చెంగారావు.

"అంట్లు బరబరామని తోముతూ "మరీ ఇంత దిక్కుమాలిన జాతకం అనుకోలేదు. మా ఆఫీసులో అందరికీ స్కూటర్లు వున్నాయి. నాకు లేనందుకీ శిక్షా?" చేతులతో నెత్తిన బాదుకోబోయి చేతులు మసి చూసుకుని అప్రయత్నంగా విరమించుకుని హు... హు అని ముక్కాడు.

"అలా ముక్కుతుంటే మీరెంత బాగున్నారో" అన్నది రంగామణి భర్తను మెచ్చుకుంటూ.

"చాల్లేనీ బడాయి. నాకు స్కూటర్ కొను క్కుందామంటే డబ్బు లేదు. మా మామ నురుడు ఒక్క పండగకైనా స్కూటరు కొని వ్వడు. స్కూటర్ కనుక వుంటే అందరిలా నేను ఆఫీసుకెళ్ళి వుండే వాడిని కదా!" పగచాడు చెంగారావు.

"బంద్ అంటే మాజాకా అనుకున్నారా?"

"ఈసారి పండుగకు పిలిస్తే స్కూటరిస్తేనే వస్తాను, లేకపోతే రాను అని ఖచ్చితంగా చెబుతాను అంతే"

"మీరు మరీ వెర్రి బాగోడిలా వున్నారు. మీరు రానని ఖచ్చితంగా చెబితే మా వాళ్ళు ఆనందంగా నాలుగు రోజులు పండుగ చేసుకుంటారు తెలుసా!" అన్నది రంగామణి.

అంతలో పుత్రరత్నం ఆటలకు బయటకెళ్ళి "డాడీ!ఈ రోజు బంద్ అటకదా! ప్రక్కింట్లో అంకుళ్ళందరూ పోటీలు పడి వంటలు చేస్తుంటే నువ్వేమో ఇంకా అంట్లు తోముతున్నావా? ఆకలవుతుంది టిఫిన్ పెట్టవా?" అన్నాడు.

చెంగారావు భార్యవైపు కసిగా చూసి పళ్ళు పటపట కొరికి "ఈ దిక్కుమాలిన ఒప్పందం చుట్టుప్రక్కల అమ్మలక్కలందరకూ చెప్పావా? నువ్వు చెప్పి బాగానే వుంటావు. రేపు నేను బస్ స్టాప్‌లో కనపడితే నిన్ను కట్టుకున్న పాపానికి ఎన్ని రకాలుగా తిట్టాలో అన్ని రకాల బూతులు తిట్టి వాళ్ళ కసి తీర్చుకుంటారు. ఈ దిక్కు మాలిన వాళ్ళంతా వారంలో నాలుగు రోజులు బంద్ చేస్తుంటే ఈ కాపురం నేను చేయలేనురా దేవుడోయ్! రంగామణి, నేను ఆఫీసు దగ్గరలో ఇల్లు తీసుకుంటాను. బంద్ అయినా ఎంచక్కా నడిచి వెళతాను. నా బంగారు రంగామణివి కదూ!" బుజ్జగించాడు

చెంగారావు.

"వీల్లేదు. నేను చచ్చినా ఒప్పుకోను. ఇక్కడే వుంటాను. ప్రతిపక్ష నాయకుల పుణ్యమా అని వారానికి రెండు బంద్‌లు జరిపితే వచ్చేసారి నా ఓటు వాళ్ళకే వేస్తాను" ఒళ్ళంతా ఊగిపోయేలా నవ్వుతూ అంది రంగామణి.

★ ★ ★ ★

"డాడీ! ఛీయాక్ ఈ టిఫిన్ నేను తినను. మరీ ఇంత చెండాలంగా వుందేమిటి? పుత్రరత్నం ఆరున్నర రాగం అందుకున్నాడు.

"ఛ...మా బ్రతుకుచెడా! కొడుక్కి కాస్త కమ్మని టిఫిన్ వండి పెట్టలేరా? మీదీ ఓ తండ్రి బ్రతుకేనా? ఛ...ఛ..." అంది రంగామణి రుసరుస లాడుతూ.

"అయ్యో నా మతి మరుపు పాడుకాను. మీరు నిద్ర లేవక ముందే మా చెల్లెలు వచ్చింది. వాళ్ళాయన మీ అంత తింగరోడు కాదు. ఇవాళ బంద్ అని ముందే తెలుసుకుని రాత్రి ఆఫీసు నుండి రాలేదట. కాస్త వాళ్ళింటికెళ్ళి తోమి కాస్త టిఫిన్ చేసి పెట్టిండి. ఆక్కడ ఒక్క దానికి భోజనం దేనికి? ఇక్కడకే రమ్మనండి. అందరికీ మీరే చేసి పెడుదురు. పాపం ఇంకా కాఫీ అయినా తాగిందో లేదో పిచ్చి మొహం" చావు కబురు చల్లగా చెప్పింది చెంగారావు బావురుమని ఏడ్చాడు.

★ ★ ★ ★

"బంద్ లేని రోజు ఎంతో హాయి ఓరయ్యో. వంట చేసి చేసి నడుము విరిగిందోయ్. ఆ.. హు ఆ.. హు... పెళ్ళాం లేని మొగుడు అదృష్టవంతుడు. తిక్క పెళ్ళాంతో ఎన్నెన్ని తిప్పలు చూడయ్యో, నా ఖర్మ కాలి ఈ రోజు బంద్ వచ్చిందోయ్. నష్ట జాతకుడంటే నేనేనోయ్ ఆ హు... ఆ హు... అహు..." పాట పాడుతూ రొప్పుతూ, బట్టలు ఉతుకుతున్నాడు.

పాపారావు పకా పకా నవ్వాడు. చెంగారావు భయంగానూ, కంగారుగానూ, చూసి "అదేంటి పళ్ళాలు, గ్లాసులు దొర్లించినట్లు అలా నవ్వారు?" అన్నాడు అనుమానంగా చూస్తూ.

"ఆదా? ఈ రోజు బంద్ కదా! ఇంట్లోని వంట డ్యూటీ నాదే మరి. ఇవాళ నవ్వితే అలాంటి శబ్దాలే వస్తాయి" అని మళ్ళీ నవ్వాడు. చెంగారావు గబుక్కున చెవులు మూసుకున్నాడు కంగారుగా.

"మీ ఖర్మ పాడుకాను. నాకలాంటి బాధే లేదు. మంచి నిద్ర పాడు చేశారు" అంటూ అవులించి చిటికన వేలేసుకున్నాడు చెంగారావు.

"చాల్లే వాయ్ నీ బడాయి పాడుకాను. నీ లల్లాయి పాటలు విని మా ఆడాళ్ళు నవ్వి నవ్వి దొర్లి దొర్లి పొర్లుతున్నారు. నువ్వు బట్టలు ఉతికేటప్పుడే అలా పాడుతావా లేక వంట చేసేటప్పుడు కూడా పాడతావా అని ఆడిగి తెలుసుకురమ్మన్నారు. చెప్పు చెప్పు" కంగారుగా ఆడిగాడు పాపారావు.

ఎంతయినా మనం మగవాళ్ళం. అలా ఆడవాళ్ళు అడిగి రమ్మంటే మాత్రం మీరు నరానరి వచ్చి అడగడమేనా? నాకెంతో సిగ్గుగా వుందో" అన్నాడు చెంగారావు వంకర్లు తిరిగిపోతూ.

"సరాసరి మీ దగ్గర వచ్చె బంద్ రోజుకైనా అలాంటి పాటలు నేర్చుకోమని నన్ను అన్నాడు పాపారావు.

"ఛ... మీరు మరీను. ఊరుకోండి" అన్నాడు చెంగారావు.

"అది సరే కానీ, పెద్దాడు పులిహోర చేయమని, చిన్నది చక్రపొంగలి చేయమని చంపుకు తింటున్నారు. కాస్త చింతపండు, ఓ గ్లాసుడు పాలు వుంటే యివ్వు చెంగారావు. వచ్చే బంద్ రోజునయినా బదులు తీరుస్తాన్లే" అన్నాడు పాపారావు.

చెంగారావు తల ప్రక్కకు తిప్పి, మూతి గిరగిరా తిప్పుకుని "పోయిన బంద్ రోజున తీసుకెళ్ళిన బట్టల సబ్బు ఇంతవరకు ఇవ్వనే లేదు" గుర్తు చేశాడు.

"భలే గుర్తు చేశావు చెంగారావు. ఈవాళ బంద్ కదా యిద్దామనుకుంటే షాపులన్నీ బంద్ ఉన్నాయి. కనీసం వచ్చే బంద్ రోజయినా ఇవి, అవి కలిపి మొత్తం ఇస్తాన్లే. అయినా ఇరుగుపొరుగు అన్న తరువాత ఆ మాత్రం సహాయం చేసుకోకపోతే ఎలా? ఇవ్వు ఇవ్వు" అని కంగారు పెట్టాడు పాపారావు.

మర్నాడు బస్టాపులో చుట్టు ప్రక్కల వాళ్ళు కలిశారు. "ఏమయ్యో చెంగారావ్! అసలు నీకు బుద్ధి వుందా? నీ పెళ్ళాం అంటే నీకు ప్రేమా దోమా వుంటే నెత్తినెక్కించుకో. అది కూడా బెడ్‌రూంలో. కానీ అడ్డమైనా ఒప్పందాలు పెట్టుకుని అది మీ ఒక్కరే అమలు పరచుకుంటే బాగుంటుంది. కానీ చుట్టు ప్రక్కల వున్న ఆడాళ్ళందర్నీ పోగేసి అందర్నీ అమలు చేయమని నూరి పోయడం ఏం బాగోలేదు. మళ్ళీ వచ్చే బంద్‌కు మీ ఒప్పందం ఉపసంహరించుకుని మా ఆడవాళ్ళను కూడా ఉపసంహరించకపోయినట్లయితే ఆ రోజంతా అందరి ఇళ్ళలోనూ నువ్వే పని చేయాల్సి వుంటుంది జాగ్రత్త" ఓ అల్టిమేటం ఇచ్చారు. ఛ... ఛ... ఇకనుండి బంద్ రోజున అసలు ఇంటికే రాకూడదు అని మనసులోనే గట్టిగా తీర్మానించుకుని టపటపమని లెంపలేసుకున్నాడు చెంగారావ్. ●


## అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహణామ సారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణు లవ్వవచ్చు. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడు స్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/- 24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

**KABIR ASHRAM (M/92)**
**P.O. Maira Barith (Gaya)**



Edited Printed and Published by D. Bheem Reddy for Kakatiya Publications, 5-8-55/A. Nampally Station Road, Hyderabad-500 001, Phone: 201181.
Madras Phone: 8252940.